అభివృద్ధే లక్ష్యంగా పాలన

- మంత్రి ధర్మాన ప్రసాదరావు
- రూ.69.55 లక్షలతో రోడ్లు, కాలువ పనులకు శంకుస్థాపన



గూనపాలెంలో పార్కు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ సిక్కోలు నగర ప్రజల అవసరాలు తీర్చేదిశగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రోడ్లు, కాలువలు, తాగునీటి కుళాయిలు లేవన్న వీధి ఉండకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. శ్రీకాకుళం నగరంలో పలు కాలనీల్లో రూ.69.55 లక్షలు వ్యయంతో చేపట్టనున్న రోడ్లు, పలు అభివృద్ధి పనులకు మంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాలు తీర్చడంతో పాటు జీవన ప్రమాణాలు పెంచేదిశగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. నగరంలో 6 అర్బన్‌హెల్త్‌సెంటర్లు, రిమ్స్‌లో డాక్టర్లు, రెండుపూటలా ఇంటింటికి కుళాయి నీరు అందించినట్లు వివరించారు. విద్యలో సమూల మార్పులు తీసుకొచ్చి పేదలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎంఈ పి.సుగుణాకరరావు, డీఈ రమణమూర్తి, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డి.పి.దేవ్, ఎస్సీసెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, చల్ల శ్రీను, సాధు వైకుంఠరావు, పాలకొండ అప్పారావు, కర్రి రంగాజీ దేవ్, మండవల్లి రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపనల వివరాలు ఇలా..

- గూనపాలెంలో రూ.16.50 లక్షలతో రాజీవ్ గాంధీ పార్క్, దండి వీధిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు, బాదుర్లపేటలో రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ నిర్మాణ పనులకు, కిల్లిపాలెంలో ఎంపీపీ స్కూల్ వద్ద రూ.21.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్, డ్రైన్, కల్వర్టు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు. చిత్రంలో ఊన్న సర్వేశ్వరరావు, అంధవరపు సూరిబాబు మండవిల్లి రవి తదితరులు

- వైఎస్సార్ సీపీలో చేరిన ఊన్న సర్వేశ్వరరావు
- కళింగ వైశ్యుల మద్దతు తమకే ఉందన్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కళింగ కోమట్లు ప్రశాంత వాతావరణంలో వ్యాపారాలు సాగించుకునేందుకు నిరంతరం తాపత్రయపడే కళింగవైశ్య రాష్ట్ర, జిల్లా, నగర సంఘాలన్నీ తనకు సహకరిస్తుండటం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. తన గెలుపుకోసం ఏకపక్షంగా సపోర్టుచేయాలన్న నిర్ణయం మరింత బలాన్ని చేకూర్చిందన్నారు. శ్రీకాకుళం నగరంలో కళింగవైశ్య కులానికి చెందిన సీనియర్ నేత ఊన్న సర్వేశ్వరరావు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధిని చూసి పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజార్టీతో గెలిచే సూచన పుష్కలంగా కనిపిస్తోందన్నారు. ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారని, రాష్ట్రంలో అన్ని పార్టీలు ఒక్కటైనా వైఎస్సార్‌సీపీని ఓడించలేవని స్పష్టం చేశారు. నా రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు పోటీ చేసిన అన్ని ఎన్నికల కంటే ఈసారి అత్యధిక మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కళింగవైశ్యులకు జీవితకాలం రుణపడి ఉంటానన్నారు.

తిరుపతిలో స్థలం కేటాయింపుపై హర్షం..

కళింగ వైశ్యులకు తిరుపతిలోని మంగళంలో 20 సెంట్లు స్థలం కేటాయిస్తూ జీవో జారీచేయడం పట్ల అందరి తరపున సీఎం జగన్‌కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. 150కి పైగా కులాలు ప్రతిపాదనలు పెట్టినప్పటికి కళింగవైశ్యులకు మాత్రమే స్థలం కేటాయించడం అదృష్టమన్నారు. అన్ని రకాల హంగులతో భవనం నిర్మించుకోవాలని సూచించారు. రూ.5లక్షలు కంటే అధికంగా నిధులు ఇచ్చేవారికి శిలాఫలకంపై పేరు రాసేలా చేస్తామని చెప్పారన్నారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, కళింగవైశ్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోణార్క్ శ్రీను, నగర అధ్యక్షుడు ఊన్న నాగరాజు, సాధు వైకుంఠరావు, వైశ్యరాజు మోహనరావు, అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్, అంధవరపు రామా, బరాటం సంతోష్, తంగుడు నాగేశ్వరరావు, గుడ్ల మల్లేశ్వరరావు, వారణాసి కాంతారావు, కోరాడ వెంకటవరహాలు, ఊన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్

శ్రీకాకుళం న్యూకాలనీ: దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని ఉన్నత భారత్ అభియాన్ (యూబీఏ) స్టేట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ బి.పావని అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో గురువారం యూబీఏ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూబీఏ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.పావనిని సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, యు.బి.ఏ ఆర్డినేటర్ ఎస్.రుద్రమరాణి, కో కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.గిరిజ, టీ.ఆదిలక్ష్మి, కె.ప్రభాకరరావు, సీహెచ్ సునీత పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నగర స్థాయి కమిటీల నియామకం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం నగర ఎస్సీసెల్, విద్యార్థి విభాగం, యువజన విభాగం కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

శ్రీకాకుళం సిటీ ఎస్సీసెల్ కమిటీ:

అధ్యక్షుడిగా బత్తిలిశ్యామ్, ఉపాధ్యక్షులుగా జలగడుగుల శ్రీను, మెరక సూర్యనారాయణ, ప్రధాన కార్య దర్శులుగా నల్లపిల్లి భాను, ఆర్.సుందర్, కానుకుర్తి గోవింద్, రాణా రామారావు, రాణా శ్రీనివాసరావు, చంద్రకళ, కార్యదర్శులుగా లోపింటి చిట్టిప్రసాద్, పంకు ప్రసాద్, కమ్మ గురువులు, కె.రామకృష్ణ, దాసర పూర్ణచంద్రరావు, టి.రవి, సూర రవిప్రసాద్, ఇద్దుముల శేఖర్, రాజారావు, రాకోటి రాజేష్‌కుమార్, రాకోటి యుగంధర్, రాగోలు విజయ్, సంయుక్త కార్యదర్శులుగా బలగ జీమప్ప, రామకృష్ణ, మామిడి పురుషోత్తం, మామిడి హేమంత్, మట్ల జానకీరావు, ఫాస్టర్ రవి, మీనాకుమారి, తాడి సూర్యనారాయణ, బత్తిలి తవుడు, ముద్దాడ రాజశేఖర్, దీర్ఘాసీ ఉపేంద్ర, హేమచంద్ నియమితులయ్యారు.

విద్యార్థి విభాగం:

అధ్యక్షుడిగా మేడపల్లి వి.ఎస్‌భరద్వాజ్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ ఇస్సాక్ హుస్సేన్, రెడ్డి శివన్నారాయణ, ప్రధాన కార్యదర్శులుగా అర్జి ఈశ్వరరావు, మురపాక షణ్ముఖ, అల్లు అనిల్, బోని ఈశ్వరరావు, అలిగి దినేష్, బోర వాసుదేవరావు, కార్యదర్శులుగా వేణుగోపాల్‌దాస్, పొన్నాడ రవితేజ, మిర్తిపాటి సాయికుమార్, గార కార్తిక్, గోపాల్ పండ, ఎల్లేటి శ్రీనివాస్, జలగడుగుల సాయి ఉపేక్ష, దాసమంతుల అవినాష్, ఆరంగి తిరుమలరావు, చోడవరపు మహేష్‌బాబు, సింగూరు ఉమామహేశ్వరరావు, బుర్ర నిఖిల్, సంయుక్త కార్యదర్శులుగా కొల్లి కిరణ్‌కుమార్, రాచూరి సాయిఫల్గుణరావు, సాయి అరవెల్లి, పైడి కిరణ్, రావాడ రాము, దామోధరమణి, మురకపాక ధర్మతేజ, పైడి శివ, సింగూరు రాజశేఖర్, అర్జి మదీనా, వెంపటాపు పవన్ కుమార్, దాసరి వాసు నియమితులయ్యారు.

యువజన విభాగం:

అధ్యక్షుడిగా బరాటం సంతోష్, ఉపాధ్యక్షులుగా సింహాద్రి శ్రీను, బుంగ గంగాధర్, ప్రధాన కార్యదర్శులుగా కింతలి వెంకటేష్, తంగి కుమార్, పీస చంద్రశేఖర్, పట్నాయక్ హేమంత్, పిట్ట పెద్దబాబు, చోడిగంజి బాలకృష్ణ, కార్యదర్శులుగా అంధవరపు సంతోష్, సింగూరు రమణమూర్తి, పాలకొండ ప్రశాంత్, ఇప్పిలి రాజేష్, దుర్గాసీ భాస్కరరావు, భోగి నూకరాజు, డోల శ్రీనివాస్, బొంతు నవీన్‌కుమార్, గుడ్ల గురునాథ్, వెంపలి రాజేశ్వరరావు, అంధవరపు సురేంద్రనాథ్, గురుబెల్లి సంతోష్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఎచ్చెర్ల సుధీర్, సూర్య బత్తిలి, బుడ్డి గణేష్, పుల్లేటికుర్తి మదుసూదనరావు, బొమ్మి గోపి, లోపింటి ప్రదీప్‌కుమార్, పట్నాల శేఖర్, బొమ్మాళి ఉపేంద్ర, ఆలబోయిన మణికంఠ, దేవరశెట్టి ప్రదీప్, తిప్పన మెహర్‌వెంకటగాంధి, అంధవరపు సంతోష్ కుమార్ నియమితులయ్యారు.

నిర్భయంగా ఓటు వేయండి



బడివానిపేటలో ఫ్లాగ్ మార్చ్

ఎచ్చెర్ల క్యాంపస్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని జేఆర్ పురం సీఐ జి.రామచంద్రరావు అన్నారు. కేంద్ర బలగాలతో బడివానిపేట, డి.మత్స్యలేశం గ్రామాల్లో గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలన్నారు. ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు.

ఘనంగా సాయిమందిర వార్షికోత్సవం



భజన చేస్తున్న సాయి భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని హయాతినగరంలో సత్యసాయి భజన మండలి 22వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. మందిర కన్వీనర్ కిల్లాన ఫల్గుణరావు, కొర్నాన వేంకటరావు ఆధ్వర్యంలో భజన పాటలు, బాలవికాస్ చిన్నారులతో సాంస్కృతిక ప్రదర్శనలు, అమృతకలశాల పంపిణీ జరిగాయి. అనంతరం జరిగిన సభలో సూర రామచంద్రరావు, పి.నాగేశ్వరరావులు మాట్లాడుతూ సత్యసాయి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంరం పి.షణ్ముఖరావు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమంలో మందిరం సభ్యులు కిల్లాన మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



జి.సిగడాం: బాతువలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: లావేరు మండలంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ విజయానికి శ్రీరామరక్ష అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని సేతుభీమవరం, నడిమివలస, ఎందువ, గెడ్డకంచరాం, బాతువ, డీఆర్‌వసల, పున్నాం, నిద్దాం, వెలగాడ, దేవరవలస గ్రామాల్లో గురువారం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎచ్చెర్ల నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీతో గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి, మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, నియోజకవర్గం జేసీఎస్ డోల వెంకటరమణ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీల, వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని లావేరు 1, 2 సచివాలయాలకు సంబంధించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ వలంటీర్లతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వలంటీర్లు ఈ రెండు నెలలు కష్టపడి పనిచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాలు ప్రగతి సాధించాలన్నా, వ్యక్తిగతంగా ప్రజలు అభివృద్ధి చెందాలన్నా చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం యూనిట్–2 ఆధ్వర్యంలో ధర్మవరంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కొనసాగుతోంది. ఈ శిబిరంలో భాగంగా గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.బాలికా విద్య, బాలికల భద్రత, బాల్య వివాహాలు నిర్మూలన వంటి వాటిపై ప్రజల్లో అవగాహన అవరమన్నారు. రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కులు అమలు కావాలన్నారు. క్రిమినల్ నేరాలకు దూరంగా ఉండాలని, సివిల్ చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. మత్తు పదార్థాలు, మద్యం, పొగాకు ఉత్పత్తులకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓ డాక్టర్ డి.తాతారావు, న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ జేకేఎల్ సుజాత, టంకాల బాలకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం



జి.సిగడాం: దివ్యాంగురాలితో కరచాలనం చేస్తున్న మాజీ ఎంపీపీ పరిమళ

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమంతోపాటు రాష్ట్రాభివృద్ధి సంపూర్ణంగా జరుగుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ తెలిపారు. మండలంలోని యర్రవరం పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ ప్రజలకు చేస్తున్న మేలును వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిల్ల వర్షిణి రెడ్డి, వైస్ ఎంపీపీ అలుపన రమణమ్మ, యర్రవరం సర్పంచ్ అప్పయ్యమ్మ, ఎంపీటీసీ బోనెల చిన్న, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు టొంపల రామలక్ష్మి, గురాన మానస, మహంతి విజయలక్ష్మి, కంది రామదేవి, వాన ప్రమీల పాల్గొన్నారు.

మీ ఇంటికే సంక్షేమ ఫలాలు అందిస్తాం..

జి.సిగడాం: మండలంలోని ఎస్.పి.ఆర్.పురంలో మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. దివ్యాంగులు, వృద్ధుల వద్దకు వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను సీఎంను చేద్దాం అంటూ నినాదాలు చేశారు. మండల మహిళా కన్వీనర్లు కంది రమాదేవి, గురాన మానస, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజలు ఆర్థిక అక్షరాస్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎచ్చెర్ల ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఎస్.గిరిబాబు అన్నారు. చినరావుపల్లిలో బ్యాంకు సేవలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు సేవలు, డిజాజిట్లు, బీమా వంటి వాటిపై అవగాహన కల్పించారు. పంట రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పోషకాహారంతోనే చిన్నారుల్లో పెరుగుదల



పౌష్టికాహార ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

శ్రీకాకుళం అర్బన్: పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలను ఆహారంగా అందిస్తే చిన్నారుల్లో పెరుగుదల కనిపిస్తుందని ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ జి.శోభారాణి అన్నారు. శ్రీకాకుళం నగరంలోని కృష్ణా పార్కు సెక్టార్ పరిధిలోని గాజులవీధి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ తక్కువ బరువు గల పిల్లలను గుర్తించి ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని చిన్నారులకు గ్రోత్ డ్రైవ్ నిర్వహించారు. పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, సంధ్యారాణి, సరస్వతి, పైడి లక్ష్మి, . ధనలక్ష్మి, పద్మావతి, ఆశావర్కర్ పావని పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులు



విద్యుత్ పనులను పరిశీలిస్తున్న డీఈఈ

జి.సిగడాం: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పల్లెల్లో విద్యుత్ వాడకం ఎక్కవ కావడంతో విద్యుత్ కోతలను నియంత్రణ చేయడానికి చర్యలు చేపట్టామని శ్రీకాకుళం డివిజనల్ విద్యుత్‌శాఖ డీఈఈ బయ్యంనాయుడు వెల్లడించారు. గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం విలేకర్లలో మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని శ్రీకాకుళం డివిజనల్ పరిధిలో సుమారుగా రూ.10 కోట్లతో వివిధ రకాల పనులు చేపడుతున్నామన్నారు. రూ.7.5 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను, రూ.2.5 కోట్లతో 43 పనులకు గాను 60 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. ఏఈఈ జి.తిరుపతిరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ, మహిళలు

రణస్థలం: తెనాలికి చెందిన గీతాంజలి మృతికి కారణమైన టీడీపీ–జనసేన సోషల్ మీడియా వ్యక్తులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ సతీమణి, మాజీ ఎంపీపీ పరిమళ డిమాండ్ చేశారు. యర్రవరం పంచాయతీలో మహిళలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

కిడ్నీలపై అశ్రద్ధ తగదు



మాట్లాడుతున్న వైద్యులు

అరసవల్లి: కిడ్నీ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని, కిడ్నీల విషయంలో అశ్రద్ధ వహించకూడదని మెడికవర్ నెఫ్రాలజిస్ట్ ఆర్.రంగనాధరావు అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో యూరాలజిస్ట్ డి.హరిప్రసాద్, సెంటర్ హెడ్ డాక్టర్ సీహెచ్.సాగరిక తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయి సంస్థాన్‌లో అన్నదానం

శ్రీకాకుళం కల్చరల్: బొందిలీపురంలోని షిరిడిసాయి సంస్థాన్‌లో గురువారం అన్నదానం నిర్వహించారు. ముందుగా స్వామివారికి అర్చకులు సంతోష్ బ్రహ్మ ఆధ్వర్యంలో మూడు రకాల హారతులు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తం



సైబర్ నేరాల ప్రచార బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ రజిని, ఆశ్రా ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజిక బాధ్యత సంఘం న్యాయ వాదుల సంస్థ (ఆశ్రా) అధ్యక్షుడు గంజి ఎజ్రా అన్నారు. సైబర్ నేరాల ప్రచార బ్రోచర్లను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో వైస్‌చాన్సలర్ కేఆర్ రజిని గురువారం ఆవిష్కరించారు. న్యాయవాదులు ఇందిరా ప్రసాద్, రవికుమార్, పార్థసారధి పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని కళ్లేపల్లి గ్రామ సచివాలయంలో ఇటీవల రిజిస్ట్రేషన్ జరిగిన ఇళ్ల పట్టాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఇంటి పట్టాలను అందించామన్నారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే మళ్లీ ఈ ప్రభుత్వానికే పట్టం కట్టాలన్నారు. ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా మాటలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీవి రైతు వ్యతిరేక విధానాలు



ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ కార్మికులు

ఎచ్చెర్ల క్యాంపస్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని సీఐటీయూ జిల్లా ప్ర ధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు అన్నారు. ఎచ్చెర్ల మండల కేంద్రంలో గురువారం కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రదర్శన నిర్వహించారు.

బాలామృతం పంపిణీ

రణస్థలం: అంగన్‌వాడీలోని చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధచూపాలని జిల్లా స్త్రీ.శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతి తెలిపారు. మండలంలోని కోష్ట సెక్టర్ పరిధిలోని మాదిగపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించి పోషణ్ పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు 7 నెలల నుంచి 3 ఏళ్ల లోపు పిల్లలకు బాలామృతాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్త్రీ, శు సంక్షేమశాఖ పీఓ ఝాన్సీరాం, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



విద్యార్థుల నృత్య ప్రదర్శన

శ్రీకాళం కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద స్వామివారికి రోజూ జరిగే నిత్య నాదనీరాజనం కార్యక్రమంలో శ్రీకాకుళానికి చెందిన మెహర్ నృత్య కళానికేతన్ విద్యార్థులు గురువారం నృత్య ప్రదర్శన చేశారు. నృత్య దర్శకులు మెహర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో శిష్యులు సంధ్యశ్రీ, ప్రతీక, అనూరాధ, వాసంతిలు భరత నాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

కామాక్షి దేవికి పుష్పయాగం



శ్రీకాకుళం కల్చరల్: పాండ్రింగి వీధిలోని కామాక్షి పీఠం వార్షికోత్సవం సందర్భంగా గురువారం పుష్పయాగ మహోత్సవం ఘనంగా జరిగింది. పీఠం నిర్వాహకులు వేదుల వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో తిరువీధి, అష్టోత్తర శత కలశాభిషేకం, అమ్మవారికి రకరకాల పుష్పాలతో విశేష అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

శ్రీకాకుళం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, విఎస్‌టీ అధికారులకు ఆర్డీవో రంగయ్య గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.వి.రాణి తదితరులు పాల్గొన్నారు.